క్లుప్తంగా

ఎమ్మెల్యే గ్రంధిని కలిసిన వన్‌టౌన్ ఎస్సై



ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సై హనుమంతరావు

సాక్షి, భీమవరం: భీమవరం వన్‌టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావు సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజారంజకమైన సేవలందించి ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప విద్యుత్ ఉప కేంద్ర పరిధిలో మంగళవారం నూతనంగా బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ సోమవారం తెలిపారు. గొల్లవానితిప్ప, రామాయణ పురం, ఎల్‌వీఎన్ పురం, పల్లిపాలెం, ఈలంపూడి, లోసరి, దిరుసుమర్రు గ్రామాలతో పాటు ఇండస్ట్రీయల్ లైన్లకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

జగనన్న కాలనీలో దీపావళి సందడి



దీపావళి పండుగ చేసుకుంటున్న లబ్ధిదారులు

ఆకివీడు: జగనన్న కాలనీల్లో పలువురు లబ్ధిదారులు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కాలనీలో నూతనంగా గృహప్రవేశాలు చేసుకున్న సుమారు 650 మందికి పైగా లబ్ధిదారులు కాలనీలో తమ భవనాలను విద్యుత్ లైట్లు అలంకరించి, దీపాలు పెట్టుకుని బాణసంచా కాల్చి సందడి చేశారు. గృహప్రవేశాల అనంతరం కొత్త భవనంలోకి వెళ్లిన తరువాత తొలిసారి వచ్చిన దీపావళి పండుగను జరుపుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ఉండి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఉండి శాఖా గ్రంథాలయ అధికారి జేవీ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. 14న జాతీయ బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమ యోధుల స్మరణ, దూమపానం, మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖనం, క్విజ్, కీడా పోటీలు, 19న దిశా చట్టంపై అవగాహన, మహిళా సాధికారతపై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఆసక్తి గల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కలిగొట్లలో పీవీఎల్ పర్యటన

ఉండి: ఉండి మండల శివారు కలిగొట్ల గ్రామంలో మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చింతలపాటి రఘుపతిరాజు తెలిపారు. కార్యక్రమంలో రూ.15 లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన, రూ.52 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో వాటర్ ట్యాంక్, మైక్రో ఫిల్టర్, 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన సంపు, పైపులైన్ విస్తరణ పనులు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు చెరుకువాడలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఉండి: మండలంలోని చెరుకువాడ గ్రామంలో మంగళవారం ఉందయం 10 గంటల నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీ ఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారధులు తప్పక పాల్గొనాలని ఆయన చెప్పారు.

ప్రమాదకరంగా వంతెన మార్గం

నరసాపురం: పట్టణంలోని రుస్తుంబాదలో మంగళగుంటపాలెంకు వెళ్ళే వంతెన మార్గం ప్రమాదకరంగా ఉంది. దీంతో అటుగా వెళ్ళే వారు ఆందోళనకు గురవుతున్నారు. వంతెన ఎక్కే మార్గంలో ఇరువైపులా రాళ్ళు పైకిలేచి ఉన్నాయి. రోడ్డు శిథిలమైంది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో కొలువైయున్న గరవళ్లమ్మ, ముత్యాలమ్మ, పర్లమ్మ అమ్మవార్లను వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలతో తయారు చేసిన వంటకాలను అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించి అఖండ అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సుఖసంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గ్రంధి వెంట ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ చిల్లే వెంకటేష్, ఉప సర్పంచ్ బుద్ధాల రామకృష్ణ, గుద్దటి వెంకట రామారావు, సత్యనారాయణ, ఉండవల్లి వెంకట గణేష్, గంటా శ్రీనివాస్, గుద్దటి రవికుమార్, కొల్లి పెద్దిరాజు, కొప్పర్తి శ్రీరామచంద్రమూర్తి, గుద్దటి పూర్ణచంద్రరావు, ఉండవల్లి విశ్వేశ్వరరావు, రామాయణం కృష్ణస్వామి తదితరులు ఉన్నారు.



అమ్మవార్లను దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

తాగునీటి చెరువు పరిశీలన

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని గొల్లవానితప్ప గ్రామంలో ఆదివారం రక్షిత మంచినీటి చెరువును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. గ్రామస్తులు గ్రామ జనాభా సుమారు 8 వేలకు చేరుకోవడంతో చెరువు విస్తీర్ణం తక్కువగా ఉన్నందున శివారు ప్రాంతాలకు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంధి సమస్యను పరిష్కరించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం పలువురు గ్రామస్తులు గ్రామంలో అంతర్గత రోడ్లు, జగనన్న కాలనీలో విద్యుత్, నీటి వసతి తదితర అభివృద్ధి పనులు జరగడంతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సీనియర్ నాయకులు గుద్దటి వెంకట రామారావు, సర్పంచ్ చిల్లే వెంకటేష్, ఉప సర్పంచ్ బుద్ధాల రామకృష్ణ, గంటా శ్రీనివాస్, ఉండవల్లి వెంకట గణేష్, గుద్దటి రవికుమార్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి

దోషులను శిక్షించాలి

సాక్షి, భీమవరం: భీమవరంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ అధ్యక్షతన మాల మహానాడు అత్యవసర సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథులుగా గుమ్మాపు సూర్య వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ బహుజన సీనియర్ నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ పాల్గొని ఆకివీడు మండలం కాపవరంలో దళితులపై జరిగిన దాడిని ఖండించారు. దోషులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీవీ రావు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు గోడి పెద్దిరాజు, కుర్రపాటి వీరస్వామి, జిల్లా ఫుడ్ కమిటీ సభ్యులు సాలా అశోక్, సాలా నాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి

భీమవరం (ప్రకాశంచౌక్): దీపావళి పండుగను భీమవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం, సోమవారం రెండు రోజులు సెలవు కావడంతో ఉద్యోగులు సైతం తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా దీపావళి పండుగ జరుపుకున్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ దీపావళి టపాసులు కాల్చుతూ సరదాగా గడిపారు.

కార్తీక మాసానికి సర్వం సిద్ధం



పంచారామ క్షేత్రంలో విద్యుత్ దీపాలంకరణలు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పంచారామ క్షేత్రంలో మంగళవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం నేపథ్యంలో సర్వం సిద్ధం చేశారు. పెద్ద సంఖ్యలో తరలి రానున్న భక్తులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయం లోపల, బయట విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. మంగళవారం తెల్లవారు జాము నుంచి స్వామివారికి నిర్విరామంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు.

ప్రజల్లోకి 'జగనన్న ప్రగతి పథం'

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- పెదఅమిరంలో ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరణ

కాళ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి తెలిపేందుకు ప్రజల్లోకి జగనన్న ప్రగతిపథం పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పెదఅమిరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం జగనన్న ప్రగతిపథం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ వింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18న విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై భారీ ర్యాలీ నిర్వహిస్తారన్నారు. గత పాలనలో జరగని అభివృద్ధి తెలియజేస్తూ, గత నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన రాష్ట్ర ప్రగతిని వివరించడమే జగనన్న ప్రగతిపథం ముఖ్య ఉద్దేశం అన్నారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పర్యవేక్షణలో రాష్ట్ర ఐటీ విభాగం చైర్మన్ సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ జరుగుతుందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆర్థికంగా ఆనందంగా ఉన్నారంటే ఆ గొప్పతనం అంతా సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం సభ్యులు తానంకి కిషోర్ పార్టీ నాయకులు సమక్షంలో జగనన్న ప్రగతి పథం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎల్ఎన్ పురం గ్రామ సర్పంచ్ తానంకి నాగరాజు, ఎంపీటీసీ సీహెచ్ సత్యనారాయణ, కుముదవలి గ్రామ సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణ, తానంకి రఘు తదితరులు పాల్గొన్నారు.



పెద అమిరంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి

మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

భీమవరం: కబడ్డీ, చెడుగుడు తదితర సంప్రదాయ క్రీడలను నేటి యువతకు పరిచయం చేయాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. భీమవరం మండలంలోని దిరుసుమర్రులో సెయింట్ పాల్ లూథరన్ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు ఆదివారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ క్రీడలతో దేహ దారుఢ్యం పెరగడమే కాకుండా మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వయసుతో భేదం లేకుండా గంట పాటు క్రీడలు ఆడటం వల్ల ఏ వ్యాధులు దరి చేరకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. గ్రామాలలో క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించవచ్చన్నారు. ఎంతోమంది గ్రామీణ క్రీడాకారులు దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారన్నారు. విద్యార్థిదశ నుంచే క్రీడలలో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అనంతరం ప్రథమ స్థానం సాధించిన దాసు ఫ్రెండ్స్(నెల్లూరు)కు రూ.40 వేలు, షీల్డ్, ద్వితీయ స్థానం సాధించిన శ్యామ్ ఫ్రెండ్స్(ప్రకాశం)కు రూ. 30 వేలు, షీల్డ్, తృతీయ స్థానం సాధించిన అంబేడ్కర్ జట్టుకు రూ. 25 వేలు, షీల్డ్‌ను అందజేశారు. నిర్వాహకులు తోకల కాంతారావు, వర్ధనపు కాంతారావులు మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 12 వరకు జరిగిన ఈ పోటీలలో 22 జిల్లా జట్లు పాల్గొన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ఎంపిటీసీ సభ్యుడు తేలి జోషఫ్ రవికుమార్, కోళ్ల నాగేశ్వరరావు, కవురు పృథ్వీ గౌరీ శంకర్, అల్లూరి గంగాధరరాజు తదితరులు పాల్గొన్నారు.



చెడుగుడు పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన దాసు ఫ్రెండ్స్ (నెల్లూరు)కు నగదు అందిస్తున్న మండలి చైర్మన్

మూర్తిరాజుకు ఘన నివాళి

భీమవరం (ప్రకాశంచౌక్): విద్యాదాత, మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు 11వ వర్ధంతి పురస్కరించుకుని భీమవరం టూ టౌన్‌లోని అడ్డవంతెన దగ్గర ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు హాజరై మూర్తిరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో మూర్తి రాజు వందల ఎకరాల్లో ఎన్నో విద్యాసంస్థలు స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహాన్ని అందించారన్నారు. విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమంది ఉద్యోగాలు సాధించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకున్నప్పుడే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ సుబ్రహ్మణ్యం రాజు, వేగేశ్న రంగరాజు, ఇందుకూరి ప్రసాదరాజు, చేకూరి ఝాన్సీ, బుద్ధరాజు వెంకటపతి రాజు, వీవీ రాధాకృష్ణమూర్తి, గొట్టుముక్కల రామరాజు, మలిశెట్టి సాయిబాబా, అల్లు శ్రీనివాసు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

చెస్ శిక్షణ అభినందనీయం

సాక్షి, భీమవరం: పిల్లలు క్రీడాల్లో రాణించడానికి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు గ్రంధి రవితేజ అన్నారు. సోమవారం భీమవరం ఎల్‌హెచ్ టౌన్ హాల్లో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉచిత ఇంటర్నేషనల్ మాస్టర్ చెస్ కోచింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో పిల్లలు సైతం సెల్‌ఫోన్స్, ఇంటర్నెట్‌లకు ప్రభావితులవుతున్నందున విద్యలో వెనకబడటమే కాక కుటుంబ బాంధవ్యాలు కూడా విచ్ఛిన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదాసు కిషోర్ చొరవతో చెస్ ఇంటర్నేషనల్ మాస్టర్ పీడీఎస్ గిరినాథ్‌తో ఆరు గంటల పాటు చెస్‌లో రాణించడానికి క్రీడాకారులకు హై లెవెల్స్‌లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గమిని రవి పవన్‌కుమార్, సంయుక్త కార్యదర్శి మైలాపురి మురళి, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న రవితేజ

రైతులకు నాణ్యమైన సేవలందించాలి

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: రైతులకు నాణ్యమైన సేవలందించడంలో వ్యవసాయ సలహా కమిటీ ముందుండాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్‌గా నియమితులైన మండల కో ఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజును సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యాలయంలో గోపిని ఇస్సాక్ రాజు కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా సార్వా సీజన్‌లో ధాన్యం విక్రయాలకు సలహా కమిటీ పూర్తిగా సహకరించాలన్నారు. మిల్లర్లతో, రైతు భరోసా కేంద్రాల్లో ఏ విధమైన సమస్యలు తలెత్తినా తక్షణం స్పందించాలని కోరారు. ఇస్సాక్‌రాజును పార్టీ మాజీ మండల కన్వీనర్ ఎం.ఖేల్‌రాజు, మండల సచివాలయ కనివ్వనర్ పార్కి వెంకటరత్నం, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్, పార్టీ నాయకులు మడికి విక్రమ్, గూట్ల కుమార్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



ఇస్సాక్‌రాజును అభినందిస్తున్న గోపి


షుగర్ వ్యాధి నియంత్రణే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంవీ సూర్యనారాయణరాజు

ఆకివీడు: షుగర్ వ్యాధి నియంత్రణతో ఇబ్బందుల్ని తొలగించుకోవాలని ప్రముఖ వైద్యులు, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎంవీ సూర్యనారాయణరాజు సూచించారు. ప్రపంచ షుగర్ వ్యాధి నియంత్రణ దినోత్సవం సందర్భంగా మంగళవారం షుగర్ వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక లయన్స్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాలంలో షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. లయన్స్ క్లబ్‌లు, మెడికల్ ట్రస్టు, కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిబిరంలో వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు, బీపీ, కిడ్నీ సంబంధిత రక్త పరీక్షలు, గుండె, కంటి చూపు పరీక్షలు, ఉచిత కంటి ఆపరేషన్లు, కళ్ళజోళ్లు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోటుపల్లి శ్రీనివాసరావు, ప్రతినిధులు గొంట్లా కృష్ణ, సత్యనారాయణ, సన్నిధి వెంకన్నబాబు, అహ్మద్ పాల్గొన్నారు.

న్యాయం చేయకుంటే ఉద్యమిస్తాం



ఆకివీడులో పుష్పరాజ్‌ను అడ్డుకున్న పోలీసులు

ఆకివీడు: చినకాపవరం గ్రామంలో దళితులపై జరిగిన దాడిలో న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. గ్రామంలోని బాధితుల వద్దకు వెళ్లేందుకు సోమవారం ఆకివీడు వచ్చిన ఆయన్ని గుమ్ములూరు సెంటర్‌లో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు తీసుకున్న చర్య అభినందనీయమని, బాధితులకు న్యాయం చేకూర్చడమే తమ లక్ష్యమన్నారు. బాధితుల వద్దకు తమను వెళ్ళనివ్వకపోయినా వారికి తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని, నిందితులపై కఠిన శిక్షలు వేసి, అరెస్టులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆకివీడు, కాళ్ల ఎస్సైలు నాగబాబు, వీరభద్రరావు, పోలీసులు అడ్డుకున్న వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా, మండల సభ్యులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో ఇద్దరు మృతి, ఒకరికి గాయాలు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, ఒకరు గాయాలపాలైన సంఘటనలు సోమవారం చోటుచేసున్నారు. రాజోలు మండలం మలికిపురానికి చెందిన పెచ్చేటి సాయికుమార్ బెంగళూరు నుంచి భీమవరానికి రైలులో వస్తుండగా భీమవరం టౌన్‌స్టేషన్ పరిధిలో ప్రమాదవశత్తూ రైలు నుంచి జారి పడి మృతి చెందాడు. ఉండి రైల్వే గేటు వద్ద రైలు ఢీకొట్టి మరో వ్యక్తి మృతి చెందాడు. దీన్నిపై రైల్వే హెడ్ కానిస్టేబుల్ సూరిబాబు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అలాగే మెంటేవారి తోట సమీపన రైలు ఢీకొని దానయ్య అనే వ్యక్తికి గాయాలు కావడంతో అతను ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మూడు సంఘటనలపై కేసులు నమోదయ్యాయి.

వాలీబాల్ జాతీయ పోటీలకు ఇద్దరి ఎంపిక

ఆకివీడు: వాలీబాల్ జాతీయ పోటీలకు ఆకివీడుకు చెందిన ఇద్దరు బాలికలు ఎంపికయ్యారు. ఈ నెల 4, 5, 6 తేదీల్లో తిరుపతిలో జరిగిన అండర్-19 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన టీమ్‌లో బొంద ఏసుమని కర్ణాటకలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా ఈ నెల 9, 10, 11 తేదీల్లో అరకు వ్యాలీలో జరిగిన అండర్-14 వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన టీమ్‌లో ఆకివీడు బాలిక బొడ్డు లిఖిత భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికలను స్థానిక ఏఎస్ఎన్ రాజు స్పోర్ట్స్ అకాడమీ కోచ్ వల్లభని నాగరాజు, డాక్టర్ ఏఎస్ఎన్ రాజు, చందన ప్రభాకరరావు అభినందించారు.